సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY


ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 841 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | బుదవారం 01-07-2026


## చంద్రబాబు సొంత జిల్లాలోని రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు



❇మామిడి రైతులకు మద్దతుగా జీడీ నెల్లూరులో వైసీపీ నేతల ధర్నా

❇రైతులకు అండగా నిలవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్న భూమన

❇కిలో మామిడికి కనీస మద్దతు ధర రూ. 17 ఇవ్వాలని డిమాండ్

చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో ఉద్రిక్త పరిస్థితి నెల
ొంది. మామిడి పంటకు సరైన ధర కృంచాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే, పోలీసులు ఈ ధర్నాను అడ్డుకుని, వైసీపీ నాయకులను అక్కడి నుంచి తరంచారు. మిగతా 2లో

## అమరావతి విషయంలో జగన్ తన వైఖరిని మార్చుకోవాలి



⌘వైసీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమరావతి విషయంలో తన వైఖరిని మార్చుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ సూచించారు.

⌘అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట , లేనప్పుడు మరో మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.

⌘అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు, భూ సమీకరణ చేసినప్పుడు జగన్ అభ్యంతరం చెప్పలేదని, అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానుల పేరిట హంగామా సృష్టించారని విమర్శించారు.

అమరావతి : వైసీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమరావతి విషయంలో తన వైఖరిని మార్చుకోవాలని మిగతా 2లో

★రాష్ట్రంలో ఖనిజ నిల్వల గుర్తింపునకు మినరల్ మ్యాపింగ్ చేయాలని సీఎం ఆదేశం

★ఖనిజాలకు రాష్ట్రంలోనే విలువ జోడింపు ద్వారా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి

★అరుదైన ఖనిజాల వెకితీతకు క్లస్టర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన

★టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా పర్యవేక్షించాలని స్పష్టం

★ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

★ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి

★మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం

★టెక్నాలజీ వినియోగంతో కట్టుదిట్టంగా ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ

★గనుల శాఖపై సమీక్ష లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్..

# ఆదాయం పెంపే లక్ష్యం

**కడప స్టీల్ ప్లాంట్ పనులకు ముహూర్తం ఫిక్స్**

**అరుదైన ఖనిజాలపై ప్రత్యేక దృష్టి**

**టెక్నాలజీతో ఇసుక పర్యవేక్షణ**



రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వ్ల గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. మిగతా 2లో

## దేశాలు గనుక స్టాక్స్ అయితే.. నేను కళ్లు మూసుకుని ఇండియానే కొంటా

●ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌పై స్టీవ్ డైన్స్ ప్రశంస

●అయితే ఇరుదేశాల సంబంధాలు 30 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయన్న డెమోక్రాట్ నేత రో ఖన్నా



"దేశాలను స్టాక్ మార్కెట్లో షేర్లలా చూస్తే, తాను కచ్చితంగా భారత్ షేరునే కొనుగోలు చేస్తాను" అంటూ అమెరికాకు చెందిన రిపబ్లికన్ సెనేటర్ స్టీవ్ డైన్స్ భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో భారత్ వేగంగా ఎదుగుతోందని, అమెరికాతో ఆ దేశ సంబంధాలు అత్యంత కీలకమని మిగతా 2లో

## గనిలో ఘోరం: ఐదుగురు మృతి.. 15 మంది గల్లంతు

●విరిగిపడిన పాత మైనింగ్ వ్యర్థాల దిబ్బలు

●మట్టిలో కూరుకుపోయిన 20 మంది కూలీలు



హ్పాకాంత్: ఉత్తర మయన్మార్‌లోని కచిన్ రాష్ట్రం, హ్పాకాంత్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా ఒక పాత జేడ్ (పచ్చల) గని వ్యర్థాల కుప్ప ఒక్కసారిగా విరిగిపడింది. ఈ ఘోర ప్రమాదంలో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, 15 మంది గల్లంతయ్యారు. మిగతా 2లో

## ఇరాన్ ఫ్రీజింగ్ ఆస్తులు.. మసూద్ పెజెష్కియన్ కీలక ప్రకటన

●ఇరాన్ ప్రజలకు ఆదేశ అధ్యక్షుడు మసూజ్ పెజెష్కియన్ శుభవార్త చెప్పాడు.

●ఆ దేశానికి చెందిన ఆరు బియన్ డాలర్లను విడుదల చేయడానికి ఖతార్ అంగీకరించిందని పేర్కొన్నారు.



ఇరాన్ ప్రజలకు ఆదేశ అధ్యక్షుడు మసూజ్ పెజెష్కియన్ శుభవార్త చెప్పాడు. ఆ దేశానికి చెందిన ఆరు బియన్ డాలర్లను విడుదల చేయడానికి ఖతార్ అంగీకరించిందని పేర్కొన్నారు. మిగతా 2లో


### ఫడణవీస్‌తో పవన్ భేటీ.. ఏపీకి రెండు

# ఆడపులులు ఇవ్వడంపై కృతజ్ఞతలు

**ఆవాస వ్యవస్థ ఏర్పడుతుంది..**

●మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముంబైలో మంగళవారం భేటీ అయ్యారు.

●తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చర్యలపై ఈ సమావేశంలో ఇరువురు నేతలు చర్చించారు.



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముంబైలో మంగళవారం భేటీ అయ్యారు. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చర్యలపై ఈ సమావేశంలో ఇరువురు నేతలు చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌కి రెండు ఆడపులులు ఇస్తున్నందుకు ఫడణవీస్‌కి.. పవన్ కృతజ్ఞతలు తెపారు. మిగతా 2లో

### వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి పిలుపు



కేంద్రీయ గిరిజన వర్సిటీ తొ స్నాతకోత్సవంలో ప్రసంగం

పట్టభద్రుల్లో 40 శాతం, స్వర్ణ పతక విజేతల్లో 70 శాతం అమ్మాయిలేనని హర్షం

ఆధునిక సాంకేతికతతో గిరిజన సంస్కృతికి పునరుజ్జీవం తీసుకురావాలని సూచన

గిరిజన విశ్వవిద్యాలయాలు ఆత్మవిశ్వాస కేంద్రాలుగా ఎదగా

వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో దేశ యువతదే కీలక పాత్ర అని... విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను మిగతా 2లో

### 'వైఎస్ జగన్ పాదయాత్ర మొదలైతే..

# కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లే'

**జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దారుణాలపై ఎందుకు మాట్లాడరు..?**

●వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర మొదలైతే..కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లేనని మాజీ మంత్రి గుడివార అమర్నాథ్ స్పష్టం చేశారు.

●మేకప్ మంత్రి అంటూ తాను చేసిన కామెంట్స్‌కు మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చినట్లు తెపారు.



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర మొదలైతే..కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లేనని మాజీ మంత్రి గుడివార అమర్నాథ్ స్పష్టం చేశారు. మేకప్ మంత్రి అంటూ తాను చేసిన కామెంట్స్‌కు మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చినట్లు తెపారు. మంగళవారం మహిళా కమిషన్‌తో భేటీ అనంతరం మిగతా 2లో

## 'చంద్రబాబుది దుర్మార్గమైన పాలన'



❖గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపీలో హత్యలు, అఘాయిత్యాల, అమానుషాలు, దాడులు, వివక్ష, వెవేతలు కోకొల్లలుగా సాగుతున్నాయని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ధ్వజమెత్తారు.

❖సామాజిక అసమానతలు రెచ్చగొట్టేలా ఏపీలో పాలన సాగుతోందని మండిపడ్డారు.

విజయవాడ: గతంలో ఎన్నడూ లేని విధంగా ఏపీలో హత్యలు, అఘాయిత్యాల, అమానుషాలు, దాడులు, వివక్ష, వెవేతలు కోకొల్లలుగా సాగుతున్నాయని మాజీ మంత్రి మేరుగు నాగార్జున ధ్వజమెత్తారు. సామాజిక అసమానతలు రెచ్చగొట్టేలా మిగతా 2లో

➤తాను, దేవాన్ష్ అన్నదమ్ముల్లా కొట్టుకుంటామన్న లోకేశ్

➤మంగళగిరిలో ఓడిపోయాక ఎంతో బాధపడ్డా.. దేవాన్ష్‌తో చెస్ ఆడితే పరువు పోయింది: నారా లోకేశ్

➤డిగ్రీలు కాదు... ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేదే నిజమైన విద్య: మంత్రి నారా లోకేశ్

➤మంగళగిరిలో ఓడిపోయిన తర్వాత తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యానని వెల్లడి

➤తక్కువ మార్కులు వచ్చాయనో, ఫెయిల్ అయ్యామనో కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచన

➤విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొ స్నాతకోత్సవంలో పాల్గొన్న లోకేశ్

➤అన్ని వర్గాల అభివృద్ధితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని వ్యాఖ్య

➤విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దుతామని స్పష్టం

➤కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

### రాష్ట్రపతి జీవితమే స్ఫూర్తి.. ఆమె ఎదుర్కొన్న దుఃఖాన్ని ని

# మనం ఊహించలేం

**అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే సమగ్రాభివృద్ధి**

**భవిష్యత్ నాయకులను తయారు చేస్తాం**




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం దేశంలోని ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా గిరిజన యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్య అనేది కేవలం డిగ్రీలు ప్రదానం చేసే ప్రక్రియ కాదని, అది తరాల భవిష్యత్తును నిర్దేశించే శక్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మిగతా 2లో

## రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఇన్‌ఛార్జిల నియామకం



▶▶తక్షణమే అమల్లోకి ఉత్తర్వులు జారీ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

▶▶ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

▶▶రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త జిల్లా ఇన్‌ఛార్జిలను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా 2లో

## దేశాలు గనుక స్టాక్స్ అయితే.. నేను కళ్లు మూసుకుని ఇండియానే కొంటా

ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్డీటీవీ' కథనం ప్రకారం.. వాషింగ్టన్ డీసీలో జరుగుతున్న యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ (యూఎస్ఐఎస్‌పీఎఫ్) సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీ అయిన రిపబ్లికన్ పార్టీ సెనేట్ ఎన్నికల ప్రచార విభాగానికి స్టీవ్ డైన్స్ అధిపతిగా ఉన్నారు. దీంతో ఆయన ట్రంప్ పార్టీ నాయకత్వానికి అత్యంత సన్నిహితుడిగా, రాజకీయంగా కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. భారత్ ఆర్థిక వృద్ధిని ఉటంకిస్తూ ఆయన తన ప్రశంసలకు కారణాలను వివరించారు."జీడీపీ దృష్ట్యా చూస్తే ప్రపంచంలోని టాప్ 20 ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఐదో స్థానంలో ఉంది. త్వరలోనే జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి చేరుకోనుంది. అంతేకాదు, ఈ టాప్ 20 దేశాలలో ఈ ఏడాది, వచ్చే ఏడాది కూడా అత్యధిక జీడీపీ వృద్ధి రేటును నమోదు చేయబోయేది భారతే. అందుకే భారత్ ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తోంది" అని డైన్స్ పేర్కొన్నారు.

## గనిలో ఘోరం: ఐదుగురు మృతి.. 15 మంది గల్లంతు

ఆదివారం రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుతురులో పలువురు కార్మికులు గని వ్యర్థాలలో విలువైన రత్నాల ముక్కలను వెతుకుతుండగా, ఈ విపత్తు సంభవించింది. భారీ వర్షాల కారణంగా ఈ మట్టి దిబ్బలు అస్తవ్యస్తంగా మారాయని స్థానిక అధికారులు తెలిపారు.ఈ ప్రమాదంలో సుమారు 20 మంది కూలీలు మట్టి కింద కూరుకుపోయినట్లు సమాచారం. ప్రస్తుతం రెస్క్యూ టీమ్‌లు గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు ముమ్మరం చేసి, తవ్వకాలు జరుపుతున్నాయి. మయన్మార్ మైనింగ్ రంగంలో ఇటువంటి భారీ ప్రమాదాలు రుతుపవనాల కాలంలో సర్వసాధారణంగా జరుగుతుంటాయి. ప్రమాదకరమైన రీతిలో గనులు తవ్వడం, వ్యర్థాలను పెద్ద ఎత్తున పేరుకుపోయేలా చేయడం వల్ల వర్షాలకు ఇవి కుప్పకూలి ఇక్కడి పేద కూలీల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి.

## ఇరాన్ ఫ్రీజింగ్ ఆస్తులు.. మసూద్ పెజెష్కియన్ కీలక ప్రకటన

త్వరలోనే ఆ డబ్బు విడుదల కానుందని పేర్కొన్నారు.అయితే అమెరికా మాత్రం స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులేవీ విడుదల చేసేది లేదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.గత కొంత కాలంగా ఇరాన్- అమెరికా చర్చలు సజావుగా సాగకపోవడానికి స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులు సైతం ఓ కారణం విదేశాల్లో ఫ్రీజ్ చేసిన తమ దేశ ఆస్తులను వెంటనే విడుదల చేయాలని ఇరాన్ పట్టుబట్టడం దానికి అమెరికా ససేమిరా అనడంతో చర్చల వ్యవహారం ఎంత మాత్రం ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల అమెరికా అధ్యక్షుడు సైతం నిధులు విడుదల చేసేది లేదన్నారు.

## చంద్రబాబు సొంత జిల్లాలోని రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు

ఈ సందర్భంగా భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సీఎం చంద్రబాబు తన సొంత జిల్లాలోనే రైతుల కష్టాలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతులకు అండగా నిలవడంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. మామిడి రైతులకు కిలో కనీస మద్దతు ధర రూ.17 ఇవ్వాలని డిమాండ్ చేశారు.పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం తోతాపురి మామిడిని కిలో రూ.17.50 చొప్పున దాదాపు లక్షా 30 వేల టన్నులు కొనుగోలు చేయడానికి అంగీకరించిందని భూమన ఈ సందర్భంగా గుర్తుచేశారు. పొరుగు రాష్ట్రంలో ఉన్న శ్రద్ధ మన ముఖ్యమంత్రికి లేదని, చంద్రబాబు వెంటనే కేంద్రంతో మాట్లాడి ఇక్కడి రైతులకు కూడా అదే స్థాయిలో న్యాయం చేయాలని కోరారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో తోతాపురి మామిడి ధర ఎప్పుడూ రూ.25 కంటే తగ్గలేదని, రైతులకు పూర్తి భరోసా ఉండేదని చెప్పారు. మామిడి రైతులకు న్యాయమైన ధర దక్కే వరకు తమ పార్టీ తరపున పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## అమరావతి విషయంలో జగన్ తన వైఖరిని మార్చుకోవాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ,లేనప్పుడు మరో మాట్లాడడం మానుకోవాలని హితవు పకారు. అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు, భూ సమీకరణ చేసినప్పుడు జగన్ అభ్యంతరం చెప్పలేదని, అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానుల పేరిట హంగామా సృష్టించారని విమర్శించారు.పార్లమెంట్‌లో 40 పార్టీలు ఏకగ్రీవంగా మద్దతిచ్చినా అమరావతి రాజధానిని కాదని మావిగన్ అంటూ కొత్త పలుకులు పలకడం సరికాదని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలను ఆలోచింపజేసేదిగా ఉండాలని, గందరగోళ పరిస్థితి కృంచవద్దని అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన వైసీపీ నాయకులపై దాడిని ఖండించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వైసీపీ నాయకులు అక్కడికి వ ఎందుకు వెళ్లారని పేర్కొనడాన్ని తప్పుబట్టారు.

## 'చంద్రబాబుది దుర్మార్గమైన పాలన'

ఏపీలో పాలన సాగుతోందని మండిపడ్డారు. కూటమి పాలనలో శాంతి భద్రతలపై ఈరోజు(మంగళవారం, జూన్ 30వ తేదీ) విజయవాడలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మేరుగ మాట్లాడారు. ఏ ముఖ్యమంత్రి అయినా రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయా. సామాజిక అసమానతలు రెచ్చగొట్టేలా ఏపీలో పాలన సాగుతోంది. పరిపాలనలో తన., మన బేధాలు పాటిస్తున్న వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు పాలన దుర్మార్గమైన పాలన. ముద్దాయిలుగా ఉన్న నేతలతో కసి పాలన చేస్తున్నారు. దళిత ప్రిన్సిపాల్ ను వేధించిన కూన రవికుమార్ పై ఇప్పటి వరకూ నో కేస్. విజయనగరం జిల్లాలో ఎస్సీలు, బీసీల పై దాడులు చేస్తే నో కేస్. విశాఖ జిల్లాలో మహిళను వివస్త్రగా మార్చితే ఎమ్మెల్యే పై నో కేస్. డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహించే పిఠాపురంలో దళితులను వెవేస్తే నో కేస్. కాకినాడలో ఎమ్మెల్యే పంతం నానాజీ దళిత ప్రిన్సిపల్ ను చెంపదెబ్బ కొడితే నో కేస్. రాజమండ్రిలో సాగర్ అనే దళిత యువకుడిని బట్టప్పి నిలబెడితే నో కేస్. సాయికృష్ణ , క్రాంతికుమార్ కుటుంబాలకు న్యాయం చేయా. దళిత మహిళ హోంమంత్రి అని చెప్పుకోవడానికి మాకు సిగ్గేస్తోంది' అని పేర్కొన్నారు.

## రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఇన్‌ఛార్జిల నియామకం

ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త జిల్లా ఇన్‌ఛార్జిలను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం, బూత్ కమిటీల బలోపేతం, సంస్థాగత విస్తరణ, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, పార్టీ కార్యక్రమాల సమన్వయం వంటి బాధ్యతలను జిల్లా ఇన్‌ఛార్జిలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా నియమించిన జిల్లా ఇన్‌ఛార్జిల వివరాలు ఇలా ఉన్నాయి.

పార్వతీపురం మన్యం -- శ్రీ పోమేర శ్రీనివాసరావు
అల్లూరి సీతారామరాజు -- శ్రీ పుట్ట గంగయ్య
పోలవరం -- శ్రీ గాదే శ్రీనివాసరావు
శ్రీకాకుళం -- శ్రీ రవీందర్ రెడ్డి మేడపాటి
విజయనగరం -- శ్రీ ఎన్. విజయానంద రెడ్డి
విశాఖపట్నం -- శ్రీమతి రెడ్డి పావని
అనకాపల్లి -- శ్రీ ఏ.పీ.ఆర్. చౌదరి
కాకినాడ -- శ్రీ ఆకుల శ్రీధర్
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ -- శ్రీ కరంకి శ్రీనివాస్
తూర్పు గోదావరి -- శ్రీ బుద్ధా లక్ష్మీనారాయణ
పశ్చిమ గోదావరి -- శ్రీమతి శ్రీదేవి రేలంగి
ఏలూరు -- శ్రీ రామ్ కుమార్ చిలుకూరి
కృష్ణా -- శ్రీమతి భోగిరెడ్డి ఆదిలక్ష్మి
ఎన్‌టీఆర్ -- శ్రీ వెంకట సుబ్బారావు నార్ని (తాతాజీ)
గుంటూరు -- శ్రీ వై.వి.ఆర్. మోహన్ (దొరబాబు)
పల్నాడు -- శ్రీ తొగంటి శ్రీనివాస్ (జిల్లా ఇన్‌ఛార్జి), శ్రీ అవుల నాగేంద్ర కుమార్ యాదవ్ (జిల్లా కో-ఇన్‌ఛార్జి)
బాపట్ల -- శ్రీ గాజుల వెంకయ్య నాయుడు
ప్రకాశం -- శ్రీ జి. భరత్ కుమార్
మార్కాపురం -- శ్రీ కొక్కెర శ్రీనివాస్ యాదవ్
ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు -- శ్రీ చంద్రశేఖర్ భీమినేని
తిరుపతి -- శ్రీ పి.వి. కృష్ణారెడ్డి
చిత్తూరు -- శ్రీ కె.వి. లక్ష్మీనారాయణ రెడ్డి
అన్నమయ్య -- శ్రీ టి.డి. వరప్రసాద్
కడప -- శ్రీ కొల్లా చిట్టిబాబు
శ్రీ సత్యసాయి -- శ్రీ కునిగిరి నీలకంఠ
అనంతపురం -- శ్రీ బెస్తా చంద్రప్ప
కర్నూలు -- శ్రీ సందిరెడ్డి శ్రీనివాసులు
నంద్యాల -- శ్రీ పి.డి. పార్థసారథి (జిల్లా ఇన్‌ఛార్జి), శ్రీ అంబి కాశీ విశ్వనాథ్ (జిల్లా కో-ఇన్‌ఛార్జి).

పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. ఆదాయం పెంపే లక్ష్యం

రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ ప్రక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యుమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు ప్రక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు ప్రక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు. ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలిచ్చారు.

టెక్నాలజీతో ఇసుక సరఫరా కట్టుదిట్టం

రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషించటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అపారమైన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సమగ్రమైన 'మినరల్ మ్యాపింగ్' చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేవలం ముడి ఖనిజాలను వెలికితీయడమే కాకుండా, వాటికి రాష్ట్రంలోనే విలువ జోడించే (వాల్యూ యాడిషన్) ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందాలని స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "దేశంలోని కొన్ని రాష్ట్రాలు కేవలం ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయంతోనే రెవెన్యూ మిగులు సాధిస్తున్నాయి. మన రాష్ట్రంలోనూ ఖనిజ సంపదకు మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా విస్తృత అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎండీసీ ద్వారా ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. దీనిపై నిపుణులతో అధ్యయనం చేయించి, ఒక పటిష్టమైన విధానాన్ని రూపొందించాలి" అని అన్నారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా వంటి ఖనిజాలకు ఇక్కడే విలువ జోడింపు ప్రక్రియలు జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాల్లో కీలకంగా ఉపయోగపడే అరుదైన భూ ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్)పై సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏపీ, ఒడిశా, కేరళ రాష్ట్రాల్లో లభ్యమయ్యే ఈ ఖనిజాల కోసం ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ వంటి అత్యంత విలువైన ఖనిజాల నిల్వలను కచ్చితంగా అంచనా వేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలోని జొన్నగిరి, చిత్తూరు జిల్లా చిగురుగుంట ప్రాంతాల్లో ఉన్న బంగారం నిల్వలపై మరింత లోతుగా అధ్యయనం చేసి, ఇతర బ్లాకుల్లోనూ అన్వేషణ జరపాలని గనుల శాఖకు సూచించారు. రాష్ట్రంలో మొత్తం 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్, ఇతర విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అధికారులు ఈ సమావేశంలో సీఎంకు వివరించారు.ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఇసుక విధానంలో పారదర్శకతకు, అక్రమాలకు తావులేకుండా చూడటానికి టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. "ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఇసుకను ఉచితంగా అందిస్తోంది. ఇది దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే" అని స్పష్టం చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు, శాటిలైట్ చిత్రాల ద్వారా నిరంతర నిఘా, ఇసుక రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం సమకూరేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారైంది. జులై 3న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు నంద్యాల ఎంపీ శబరి తెలిపారు. కడప స్టీల్ ప్లాంట్ రాయలసీమ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్న ఆమె, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

## రాష్ట్రపతి జీవితమే స్ఫూర్తి.. ఆమె ఎదుర్కొన్న దుఃఖాన్ని మనం ఊహించలేం

జీవిత ప్రస్థానాన్ని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. "ఈ విశ్వవిద్యాలయం ఎందుకు ముఖ్యమో చెప్పడానికి మన ప్రియతమ రాష్ట్రపతి జీవితం కంటే గొప్ప ఉదాహరణ లేదు. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా ఉపర్‌బేడా అనే చిన్న గిరిజన గ్రామంలో పుట్టిన ఆమె, పాఠశాలకు వెళ్లడమే కష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఆ రోజుల్లో గిరిజన బాలికలు ఉన్నత విద్యను అభ్యసించడం చాలా అరుదు. అయినప్పటికీ, తన గ్రామం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మొదటి మహిళగా ఆమె నిలిచారు. ఆ ఒక్క అడుగు ఆమె భవిష్యత్తునే కాకుండా, తర్వాతి తరం అమ్మాయిల ఆకాంక్షలను కూడా మార్చేసింది" అని లోకేశ్ వివరించారు.రాజకీయాల్లోకి రాకముందు ఆమె ఉపాధ్యాయురాలిగా పనిచేశారని, జీవితాలను తీర్చిదిద్దడంలోనే తనకు అత్యంత సంతృప్తి లభించిందని ఆమె తరచూ చెబుతారని గుర్తుచేశారు. "ఆమె ప్రజా జీవితం ఎప్పుడూ ప్రత్యేకాధికారాలతో నిర్మితం కాలేదు. కౌన్సిలర్‌గా మొదలై, వైస్ ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యే, మంత్రి, గవర్నర్, చివరకు భారత రాష్ట్రపతి స్థాయికి అంచెలంచెలుగా ఎదిగారు. ప్రతి మైలురాయిని సంవత్సరాల ప్రజా సేవ ద్వారానే ఆమె సాధించారు" అని లోకేశ్ కొనియాడారు.ఆమె జీవితంలో ఎదుర్కొన్న వ్యక్తిగత విషాదాలను కూడా లోకేశ్ ప్రస్తావించారు. "2009 నుంచి 2014 మధ్య కాలంలో ఇద్దరు కుమారులు, భర్త, తల్లి, సోదరుడిని కోల్పోయారు. అటువంటి దుఃఖాన్ని మనలో చాలా మంది ఊహించలేరు. అయినా ఆమె నిరాశకు లొంగిపోలేదు. ఆధ్యాత్మికతలో లీనమై, ప్రజా సేవలోకి తిరిగి వచ్చి, తన వ్యక్తిగత బాధను ఇతరుల పట్ల కరుణగా మార్చుకున్నారు. పేదలు కలలు కనడమే కాదు, వాటిని నెరవేర్చుకోగలరనడానికి నా ఎన్నికలే నిదర్శనం అని ఆమె రాష్ట్రపతిగా ప్రమాణం చేసినప్పుడు చెప్పారు. ఆ మాటలు కేవలం ఉత్సవ ప్రసంగం కాదు, అది అడ్డంకులను ఎదుర్కొని జీవించిన జీవిత సారం," అని లోకేశ్ ఉద్వేగంగా అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని లోకేశ్ తెలిపారు. "ప్రతి విద్యార్థికి ఉపాధి, ప్రతి విశ్వవిద్యాలయం వినూత్నంగా, ప్రతి పరిశోధకుడు శక్తిమంతుడిగా ఉండాలన్నదే మా లక్ష్యం. ప్రపంచంలో అత్యుత్తమ ప్రతిభతో పోటీపడే ఆత్మవిశ్వాసాన్ని ప్రతి యువకుడిలో నింపాలనుకుంటున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థులకు సందేశమిస్తూ, "విజయాన్ని మీరు పొందే పదవితో కాకుండా, మీరు సృష్టించే మార్పుతో, మీరు తాకిన జీవితాలతో కొలవండి. డిగ్రీ మీకు వృత్తిని ఇవ్వొచ్చు, కానీ శీలం గౌరవాన్ని, సేవ వారసత్వాన్ని ఇస్తాయి. మీలో కొందరు రాజకీయాల్లోకి వచ్చి దేశ రాజకీయ గమనాన్ని మార్చాలని నేను ఆకాంక్షిస్తున్నాను" అని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాన్ష్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధం, తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులపై చేసిన కొన్ని ఆసక్తికరమైన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఇటీవల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ప్రభుత్వ స్కూళ్ల టాప్ స్టూడెంట్స్ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో లోకేశ్ తన కుటుంబానికి చెందిన విషయాలతో పాటు రాజకీయ, విద్యా వ్యవస్థకు సంబంధించిన ఎన్నో విషయాలను ఓపెన్‌గా షేర్ చేసుకున్నారు.ఇంట్లో తాను, తన కుమారుడు దేవాన్ష్ ఇద్దరం తండ్రీకొడుకుల్లా కాకుండా ఎప్పుడూ అన్నదమ్ముల్లా కొట్టుకుంటూ ఉంటామని లోకేశ్ సరదాగా నవ్వించేశారు. సాధారణంగా పిల్లలకు తండ్రులు సలహాలు ఇస్తుంటారు కానీ, తాను మాత్రం దేవాన్ష్‌కు ఎలాంటి సలహాలు ఇవ్వనని.. ఆ హోమ్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలను తన భార్య బ్రహ్మణియే పక్కాగా చూసుకుంటుందని స్పష్టం చేశారు. కానీ ఆ ఓటమితో కుంగిపోకుండా, పట్టువదలకుండా ఐదేళ్ల పాటు గ్రౌండ్ లెవెల్‌లో జనం మధ్యే ఉండి నిరంతరం కష్టపడటం వల్లే.. మొన్నటి ఎన్నికల్లో ఏకంగా 91 వేల భారీ మెజారిటీతో పబ్లిక్ తనను గెలిపించారని చెప్పారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని లేదా ఫెయిల్ అయ్యామని స్టూడెంట్స్ ఎవరూ సూసైడ్స్ లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని.. FAIL అంటే First Attempt In Learning (నేర్చుకోవడంలో మొదటి ప్రయత్నం) అంటూ విద్యార్థుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. తాను కూడా భారతీయ విద్యా వ్యవస్థ కంటే అమెరికా ఎడ్యుకేషన్ సిస్టమ్‌లోనే ఎక్కువగా సక్సెస్ అయ్యానని తన స్వీయ అనుభవాన్ని పంచుకున్నారు.

## ఫడణవీస్‌తో పవన్ భేటీ.. ఏపీకి రెండు ఆడపులులు ఇవ్వడంపై కృతజ్ఞతలు

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై వీరిద్దరు మాట్లాడారు. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి ఏపీకి రెండు ఆడపులులు ఇచ్చే అంశాలపై ఇరువురు నేతల మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని ఈ సమావేశంలో వారు నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. సీఎం దేవేంద్ర ఫడణవీస్ అందిస్తున్న సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చరిత్రలో ఓ ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. తూర్పు కనుమల్లో ఆడపులుల ప్రవేశంతో అంతరసంతానోత్పత్తి సమస్యలను అధిగమించడంతోపాటు, జన్యు వైవిధ్యం పెరిగి, పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుందని చెప్పుకొచ్చారు. తద్వారా తూర్పు కనుమల్లో ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధి కలిగిన పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. శాస్త్రీయ విధానాలు, స్థిరమైన వన్యప్రాణి నిర్వహణ ఆధారంగా జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయనే అంశాన్ని ఈ సంయుక్త సంరక్షణ కార్యాచరణ ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

### వారి సమన్వయంతో ముందుకెళ్తాం

ఆంధ్రప్రదేశ్ -- మహారాష్ట్రల మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం తూర్పు కనుమల్లో పులుల దీర్ఘకాలిక సంరక్షణకు విశేషంగా దోహదపడుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తమకు నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్న కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కి కూడా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. వన్యప్రాణి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి మరింత సమన్వయంతో ముందుకెళ్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారుడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సభా ప్రాంగణం బురదమయంగా మారడంతో, రైతులు ఎలాంటి ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, మంత్రుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించాలని భావించినా వాతావరణ పరిస్థితులతో వాయిదా వేశామని తెలిపారు.

## 'వైఎస్ జగన్ పాదయాత్ర మొదలైతే.. కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లే'

ఆయన మీడియాతో మాట్లాడారు.నేను మహిళలను అవమానించానని టీడీపీ నాపై తప్పుడు ప్రచారం చేసింది. నేను చేసిన కామెంట్ పొలిటికల్ సెటైర్ మాత్రమే. హోంమంత్రి అనిత మా పార్టీ నేతలపై అనేకసార్లు ఇష్టానుసారం మాట్లాడారు. వ్యవస్థలపై గౌరవంతోనే విచారణకు హాజరయ్యాను. నేను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నానని మహిళా కమిషన్‌కు చెప్పాను.టీడీపీ, కూటమి నేతలు ఊహించున్నవాటికి సమధానం చెప్పాల్సిన అవసరం లేదు.రాజకీయంగా మీరు వంద అంటున్నారు.. మేం ఒక్కటంటే బాధ వచ్చిందా..?. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై హత్యలు, అత్యాచారాలపై హోంశాఖ ఎందుకు మాట్లాడటం లేదు.సాయికృష్ణ తల్లిబూడిద కోసం బాధపడుతుంటే ఎందుకు స్పందించరు. ఉప్పాల హారికపై దాడి జరిగితే ఎందుకు స్పందించరు?. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దారుణాలపై ఎందుకు మాట్లాడరు..?.డిప్యూటీ స్పీకర్ మాటలు చూస్తుంటే ఇప్పుడున్న హోంమంత్రి పనికి రారా అనిపిస్తోంది. మహిళలపై దాడులు జరుగుతుంటే స్పందించని హోంమంత్రి పదవి ఉంటే ఎంత?.. ఊడితే ఎంత..? అని మండిపడ్డారు.మహిళలపై నాకు అపారమైన గౌరవం ఉంది. వైఎస్ జగన్ పాదయాత్ర మొదలైతే.. కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లే.కూటమి నేతలకు మహిళలంటే గౌరవం లేదన్నారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళగిరిలో రాష్ట్ర మహిళ కమిషన్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. హోంమంత్రి అనితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ అమర్ నాథ్ ను మహిళా కమిషన్ విచారణకు పిలిచింది. అమర్నాథ్ తో పాటు ఆయన అడ్వకేట్ కూడా లోపలికి వెళ్లేందుకు రాగా ఆయన్ని కూడా పోలీసులు అనుమతించారు. అమర్నాథ్ కు మద్దతుగా ఉత్తరాంధ్ర నుండి మాజీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు కార్యాలయం బయట వాగ్వాదం నెలకొంది. విచారణకు హాజరయ్యే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. హోం మంత్రి అనితపై తాను చేసిన కామెంట్లలో ఎలాంటి తప్పు లేదని అన్నారు.తాను ఎక్కడా మహిళలను ఉద్దేశించి అనుచితంగా మాట్లాడలేదని చెప్పారు. రాజకీయాల్లో విమర్శలు చేయడం సహజం అని అనితపై తాను చేసింది కూడా కేవలం రాజకీయ విమర్శమాత్రమేనని క్లారిటీ ఇచ్చారు. టీడీపీ తన మాటలను వక్రీకరించి ఆందోళన చేపట్టిందని అన్నారు. ఇదిలా ఉంటే కొద్దిరోజుల క్రితం కిలోల కొద్ది మేకప్ వేసుకుంటుంది.. అంటూ గుడివాడ అమర్నాథ్ హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని విచారణకు ఆదేశించింది. ఇప్పటికే రెండు సార్లు అమర్నాథ్‌ను విచారణకు పిలవగా ఆయన హాజరుకాలేదు. మూడోసారి విచారణకు ఆదేశించడంతో నేడు హాజరయ్యారు.

## వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి పిలుపు

అందిపుచ్చుకుంటూనే మన గిరిజన సంస్కృతి, వారసత్వానికి పునరుజ్జీవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం నాడు విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులకు, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ యూనివర్సిటీలో పట్టాలు పొందిన విద్యార్థులలో దాదాపు 40 శాతం మంది, స్వర్ణ పతకాలు సాధించిన వారిలో 70 శాతం మంది అమ్మాయిలే కావడం పట్ల ఆమె ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఇది మహిళా సాధికారతకు, లింగ సమానత్వం పట్ల సంస్థకున్న నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు.గిరిజన విశ్వవిద్యాలయాలపై ప్రత్యేక బాధ్యతలు ఉన్నాయని రాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ సంస్థలు కేవలం విద్యా కేంద్రాలుగా మిగిలిపోకుండా, గిరిజన సమాజంలో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, విధాన రూపకల్పనకు కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, వనాధికారాల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత ఇలాంటి సంస్థలపై ఉందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ఈ విశ్వవిద్యాలయం గిరిజన యువత సర్వతోముఖాభివృద్ధికే కాకుండా, ఈ ప్రాంత సమగ్ర వికాసానికి కూడా గణనీయమైన కృషి చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు.ప్రియమైన విద్యార్థులారా, ఈ స్నాతకోత్సవం మీ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం. ఇది సంతోషించుకునే రోజే అయినా, భవిష్యత్తుపై సంకల్పం తీసుకోవడానికి కూడా ప్రేరణనిస్తుంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే యువత నూతన నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు, మీ పరిసరాల నుంచి నేర్చుకుంటూ, ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. తమ సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధం కొనసాగిస్తూనే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు.అటవీ ఉత్పత్తులు, హస్తకళలు, చిరుధాన్యాలు, ఔషధ మొక్కలు, ఎకో-టూరిజం, స్థానిక నైపుణ్యాలను ప్రోత్సహించేలా గిరిజన విశ్వవిద్యాలయాల్లో నూతన ఆవిష్కరణలు జరగాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఉత్తరాంధ్ర గిరిజన తెగల సాధికారత కోసం ఈ వర్సిటీ 'సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్'ను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. గిరిజన సంక్షేమం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఇంధన పరిరక్షణ వంటి అంశాలపై ఈ విశ్వవిద్యాలయం దృష్టి సారించిందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమ సమాజంతో కూడిన వికసిత భారత్ నిర్మాణంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.మంత్రి దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి, నాటి సీఎం చంద్రబాబు నాయుడుని నడిరోడ్డుపై ఉరితీయాలని చేసిన వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకోవాలా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వంటి నేతలు సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాతృమూర్తిపై చేసిన వ్యక్తిగత, అసభ్యకర దూషణలను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు.

# ఘనంగా డేనియల్ రాజు 10వ వర్ధంతి వేడుకలు






## మెగా రక్తదాన శిబిరం - ప్రతి రక్తదాతకు రూ.5 లక్షల ప్రమాద బీమా

కర్నూలు ప్రతినిధి, జూన్ 30, (సీమకిరణం న్యూస్): సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన డేనియల్ రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వ్యవస్థాపకులు సుమన్ తండ్రి కీ.శే. డేనియల్ రాజు 10వ వర్ధంతిని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న అపూర్వ రెసిడెన్సీలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదానంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుమన్ మాట్లాడుతూ తన తండ్రి మరణం అనంతరం ఆయన స్ఫూర్తితో ప్రారంభించిన



డేనియల్ రాజు ఫౌండేషన్ ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడే అవకాశం లభించిందని తెలిపారు. రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి రక్తదాతకు, ఫౌండేషన్ సభ్యులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే కర్నూలు నగరంలో తొలిసారిగా రక్తదాతల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్‌ఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ప్రతి రక్తదాతకు రూ.5 లక్షల విలువైన ప్రమాద బీమా సౌకర్యాన్ని డేనియల్ రాజు ఫౌండేషన్ తరఫున కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శంకరయ్య తన కుమారుడు వరుణ్, కుమార్తె మేఘనతో కలిసి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డేనియల్ రాజు సతీమణి జ్యోతి కుమారి, కుమారుడు సుమన్, కోడలు మానస, కుమార్తె సుధ, అల్లుడు కళ్యాణ్ చక్రవర్తి, మనవళ్లు లక్ష్య్, అక్షయ్, అలాగే ఫౌండేషన్ సభ్యులు దివాకర్, సోమన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరం విజయవంతానికి సహకరించిన రక్తదాతలు, ఫౌండేషన్ సభ్యులు, ఆర్‌ఆర్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ సుమన్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీ సేవలు ప్రశంసనీయం

## సమాచార శాఖ ఉప సంచాలకులు కె. జయమ్మ

కర్నూలు ప్రతినిధి, జూన్ 30, (సీమకిరణం న్యూస్) : ప్రభుత్వ సేవలో నిబద్ధత, క్రమశిక్షణ, నిజాయితీతో నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించిన రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీ సేవలు సమాచార ప్రశంసనీయమని సమాచార శాఖ ఉప సంచాలకులు కె. జయమ్మ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కర్నూలులోని సమాచార శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో పదవీ విరమణ పొందిన రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీకి శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు కె. జయమ్మతో పాటు శాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా సుమారు 40 సంవత్సరాల పాటు అబ్దుల్ నబీ ఎంతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఉద్యోగ జీవితమంతా బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని అన్నారు. అప్పగించిన ప్రతి పనిని సమయపాలనతో పూర్తి చేస్తూ అధికారుల విశ్వాసాన్ని, సహోద్యోగుల అభిమానాన్ని సంపాదించు కున్నారని పేర్కొన్నారు. ఉద్యోగం అనేది కేవలం విధుల నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని అబ్దుల్ నబీ తన సేవల ద్వారా నిరూపించారని తెలిపారు. తన మృదుస్వ భావం, వినయం, సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలగడం వంటి సద్గుణాలతో అందరి మన్ననలు పొందారని అన్నారు. కొత్తగా చేరిన సిబ్బందికి మార్గనిర్దేశనం చేస్తూ, కార్యాలయ పనుల్లో సహకరిస్తూ ఆదర్శ ఉద్యోగిగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైన ఘట్టమని, అయితే సేవల ద్వారా సంపాదించిన గౌరవం, మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతాయని ఉప సంచాలకులు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం అబ్దుల్ నబీ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం శాఖ అధికారులు, సిబ్బంది ఒక్కొక్కరుగా అబ్దుల్ నభిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు



అందజేసి ఆయన భావి జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సందీప్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఫర్జానా, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లాను డ్రగ్-ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



### నంద్యాల అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాష

### జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ (ఎన్‌సిఓఆర్‌డి) కమిటీ సమావేశం





నంద్యాల క్రైమ్, జూన్ 30, (సీమకిరణం న్యూస్): జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నంద్యాల జిల్లాను డ్రగ్-ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎస్. ఖాదర్ బాష పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి ఎన్‌సిఓఆర్‌డి (మాదకద్రవ్యాల చట్ట అమలు సమన్వయంపై జాతీయ కమిటీ) సమావేశం అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్, పోలీసు, విద్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఉద్యానవనం, అటవీ, రైల్వే, రవాణా, మహిళా మరియు శిశు సంక్షేమం, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేసి, 2026--2029 మూడు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించారు. ప్రతి శనివారం డ్రగ్-ఫ్రీ ప్రతిజ్ఞ చేయించడం, నెలవారీ అవగాహన కార్యక్రమాలు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే అన్ని విద్యాసంస్థల చుట్టూ 500 మీటర్ల పరిధిని మాదకద్రవ్య రహిత ప్రాంతంగా ప్రకటించి కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందించడంతో పాటు అవసరమైతే డీ-అడిక్షన్, పునరావాస కేంద్రాలకు పంపించి సాధారణ జీవితంలోకి తీసుకురావాలని సూచించారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, సరిహద్దు ప్రాంతాల్లో నిఘా, తనిఖీలు మరింత పెంచాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పిఐటి ఎన్ డి పి ఎస్ యాక్ట్1988 కింద కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్సైజ్, రైల్వే, రవాణా శాఖలతో సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాలను బలోపేతం చేయడం, శికారిపేట, సిద్ధాపురం, ఆలేబాద్ తండా, చెంచు కాలనీలు వంటి సున్నిత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, జీవనోపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ -- 1972కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రతి శాఖ ఏడాది కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నెలవారీ పురోగతి నివేదికలు సమర్పించాలని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని అదనపు ఎస్పీ ఎస్. ఖాదర్ బాష సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

# క్షేత్రస్థాయిలో 'ఎస్ఐఆర్' వేగం పెంచాలి

### అత్యల్ప బూత్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

### ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు, సూపర్వైజర్‌లకు ఆదేశం




కర్నూలు ప్రతినిధి, జూన్ 30, (సీమకిరణం న్యూస్): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో మరింత వేగవంతం చేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. మంగళవారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. అనంతరం 177వ పోలింగ్ బూత్ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎస్ఐఆర్‌లో అత్యల్ప శాతం ఉన్న బిఎల్వోలకు ఈఆర్వో నేరుగా కాల్ చేసి, వాటికి కారణాలు తెలుసుకుని మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పురోగతి అత్యల్పంగా ఉన్న బూత్‌లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి బూత్‌లో అర్హులైన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు చేపట్టాలని, ప్రక్రియలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా పనిచేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి తప్పనిసరిగా కలవాలని, వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు రోజువారీ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఓటర్ రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, 2002 సంవత్సరంలో ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు ఉంటే వాటిని సిద్ధంగా ఉంచుకోవాలని, లేకపోతే తల్లిదండ్రులు లేదా అవ్వ, తాత, నాన్నమ్మ, జేజినాన్నలలో ఎవరిదైనా ఓటు ఏ రాష్ట్రం, నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్‌లో నమోదై ఉందో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## భూపాల్ అనుమానాస్పద మృతి కేసులో

# అపోహలు వద్దు: డోన్ డీఎస్పీ శ్రీనివాస్




డోన్ టౌన్ ,జూన్ 30,(సీమ కిరణం న్యూస్): డోన్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన భూపాల్ అనుమానాస్పద మృతి కేసుపై ప్రజలు ఎలాంటి అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని డోన్ డీఎస్పీ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. డోన్ డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 24న వెంకటాపురం గ్రామంలో భూపాల్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపారు. మృతికి సంబంధించిన ఫోరెన్సిక్, పోస్టుమార్టం నివేదికలు ఇంకా రావాల్సి ఉందని, అవి అందిన తర్వాతే మృతికి గల అసలు కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు. అప్పటి వరకు ఎలాంటి ఊహాగానాలు, అపోహలు లేదా అసత్య ప్రచారాలకు తావివ్వకుండా ప్రజలు సహకరించాలని డీఎస్పీ కోరారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు.

## జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, (సీమకిరణం న్యూస్):జూన్ 30:- జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ చేసిన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ ను కలెక్టర్ ఘనంగా పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తన సర్వీస్ కాలంలో అత్యంత నిబద్ధతతో, పారదర్శకంగా విధులు నిర్వహించారన్నారు. భావి జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యంగా సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగంలో సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు విశేష సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందడం ఒక మైలురాయి లాంటిదన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదు

### ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు,(సీమకిరణం న్యూస్):జూన్ 30:- ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూ డదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ఈవిఎమ్ గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎమ్ గోడౌన్ ను పరిశీలిస్తూ ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలన్నారు. ఈవిఎం లకు సంబంధించిన భద్రత ఏర్పాట్లు, సీసీ టీవీ పర్యవేక్షణ, ఎంట్రీ ఎగ్జిట్ రిజిస్టర్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. అదే విధంగా జిల్లాలో జరుగుతున్నటువంటి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమశీ పురోగతి గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరిశీటెండెంట్ మురళి, తెలుగుదేశం పార్టీ లీగల్ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణుడు, బిజెపి పార్టీ తరపున సాయి ప్రదీప్, వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సములు, తదితరులు పాల్గొన్నారు.


## ఓటరు జాబితా డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, (సీమకిరణం న్యూస్):జూన్ 30:- ఓటరు జాబితా డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ అధికారులకు వివరించారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా , న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశం పై ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా , న్యూ ఢిల్లీ అధికారులకు వివరిస్తూ జిల్లాలో మొత్తం 20,86,000 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 80.47% మ్యాపింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈఎఫ్ డిస్ట్రిబ్యూషన్ (EPIC కార్డ్ పంపిణీ) లో 95% కి చేరుకున్నాం అన్నారు. ఈఎఫ్ డిజిటైజేషన్ కొంచెం నెమ్మదిగా సాగుతోందని, దానిపైన ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ప్రస్తుతం 19% సాధించామని అంటే 3,96,000 డిజిటైజేషన్ చేయడం జరిగిందన్నారు. రోజుకు 1,20,000 చొప్పున లక్ష్యం పెట్టుకున్నామని, జూలై 14 నాటికి డిజిటైజేషన్ ను పూర్తి చేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ క్షేత్రస్థాయి పరిశీలనలో గమనించిన అంశాలను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా అధికారులకు వివరించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లినప్పుడు కుటుంబ సభ్యుల పాత ఓటరు గుర్తింపు కార్డు (EPIC) అందుబాటులో ఉంటే వివరాలను కేవలం రెండు నుంచి మూడు నిమిషాల్లోనే ధృవీకరించి డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయగలుగుతున్నారని తెలిపారు. అయితే, పాత ఓటరు గుర్తింపు కార్డు అందుబాటులో లేకపోవడం లేదా ఓటరు గతంలో నమోదైన నియోజకవర్గం వివరాలు తెలియకపోవడం వల్ల శోధన ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతోందన్నారు. ముఖ్యంగా ఒకే పేరుతో అనేక మంది ఓటర్లు నమోదై ఉండటంతో సరైన వివరాలను గుర్తించడం కష్టతరమవుతోందని జాయింట్ కలెక్టర్ వివరించారు.. ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు లేదా గతంలో నమోదైన నియోజక వర్గానికి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని చెబుతున్నామని, తద్వారా ఓటరు వివరాల ధృవీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకట నారాయ ణమ్మ, ఎన్నికల విభాగం సూపరిశీటెండెంట్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## బంపర్ ఆఫర్.. తక్కువ వడ్డీకే

# రూ.30 లక్షల హోమ్ లోన్.. సహా లిస్ట్‌లో ఉన్న బ్యాంకులివే!




మీరు హోమ్ లోన్ తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే మీకో మంచి అవకాశం అందుబాటులో ఉంది. తక్కువ వడ్డీకే రూ.30 లక్షల వరకు గృహ రుణాలు అందిస్తున్నాయి ప్రముఖ బ్యాంకులు. లిస్ట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా దిగ్గజ బ్యాంకులున్నాయి. మరి ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో ఓసారి తెలుసుకుందాం.ప్రస్తుత రోజుల్లో సొంతింటి కలను నెరవేర్చుకోవడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అందుకే చాలా మంది బ్యాంకుల్లో గృహ రుణం తీసుకుంటున్నారు. అయితే, హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందే పూర్తి ప్రక్రియ గురించి తెలుసుకోవాలి. ఎందుకంటే హోమ్ లోన్ అంటే ఒక దీర్ఘకాలిక బాధ్యత అని గుర్తుంచుకోవాలి. 20, 30 సంవత్సరాల పాటు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే తక్కువ వడ్డీకే లోన్స్ ఇస్తున్న బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం ద్వారా ఈఎంఐల భారం కాస్తయినా తగ్గించుకోవచ్చు.కొన్ని బ్యాంకులు ఫ్లోటింగ్ రేట్ వడ్డీ ఆఫర్ చేస్తుంటాయి. ఈ రుణాల వడ్డీ రేటు అనేది బ్యాంకుల బెంచ్‌మార్క్ రేటుతో లింక్ అయి ఉంటుంది. బెంచ్‌మార్క్ రేటులో ఏదైనా మార్పు జరిగినప్పుడు మీ వడ్డీ రేటులోనూ మార్పు ఉంటుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ రేట్ ఆఫ్ వడ్డీతోనూ లోన్స్ తీసుకోవచ్చు. మీ టెన్యూర్ మొత్తం స్థిరమైన వడ్డీ రేటు కొనసాగుతుంది. మరోకటి హైబ్రిడ్ లోన్స్ ఉంటాయి. వీటికి ఫిక్స్‌డ్ వడ్డీ రేటు, ఫ్లోటింగ్ వడ్డీ రేటు రెండింటి కాంబినేషన్ ఉంటుంది. అయితే మనం ఎంచుకునే ఆప్షన్ లో ఉండే ప్రయోజనాలు, నష్టాలను అంచనా వేయాలి. అలాగే హోమ్ లోన్ అర్హత అనేది మీకు వచ్చే ఆదాయం, తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని బట్టి ఉంటుంది. అలాగే మీకు లోన్ మంజూరయ్యే నాటికి ఉన్న రేటు స్టేట్

| బ్యాంకు పేరు | రూ.30 లక్షల వరకు లోన్‌పై వడ్డీ రేట్లు(శాతాల్లో) |
|---|---|
| బ్యాంక్ ఆఫ్ బరోడా | 9.15-10.65 |
| యూనియన్ బ్యాంక ఆఫ్ ఇండియా | 8.35-10.75 |
| పంజాబ్ నేషనల్ బ్యాంక్ | 8.45-10.25 |
| బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8.40-10.85 |
| కెనరా బ్యాంక్ | 8.50-11.25 |
| యూకో బ్యాంక్ | 8.45-10.30 |
| బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | 8.35- 11.15 |
| పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ | 8.50-10 |
| ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ | 8.40-10.60 |
| సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 8.45-9.80 |
| కోటక్ మహీంద్రా బ్యాంక్ | 8.70 నుంచి మొదలు |
| ఐసీఐసీఐ బ్యాంక్ | 8.75 నుంచి |
| యాక్సిస్ బ్యాంక్ | 8.75-13.30 |
| సౌత్ ఇండియన్ బ్యాంక్ | 8.70-11.70 |
| ఫెడరల్ బ్యాంక్ | 8.80 శాతం నుంచి |
| హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ | 8.75 |
| ఆర్‌బీఎల్ బ్యాంక్ | 8.90 శాతం నుంచి |
| ఎల్ఐసీ ఔసింగ్ ఫైనాన్స్ | 8.50-10.35 |
| బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50 |
| పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ | 8.50-14.50 |

బండ తిరుపతి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ రోజూ బిజినెస్ రంగానికి సంబంధించిన వార్తలు రాస్తుంటారు. పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, బంగారం వెండి ధరలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందిస్తుంటారు.

# డ్రైవింగ్ లైసెన్స్ పై కేంద్రం కొత్త రూల్స్



ఈ మధ్య కాలంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా వాహనాలను నడపాలని అధికారులు ఎన్ని సూచనలు చేసినా వాటిని పట్టించుకోకుండా అతివేగంతో ప్రయాణించి ప్రమాదాలకు కారణం అవుతున్నారు .దేశవ్యాప్తంగా నిత్యం వందలాది మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలను కోల్పోతున్నారు.ఈ తరుణంలోనే కేంద్రం ఓ సరికొత్త రూల్ తీసుకొచ్చింది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ కోసం ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరమే లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందినటువంటి డ్రైవింగ్ స్కూల్ లో లో ఈ ప్రక్రియను అంతా పూర్తి చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడు టెస్ట్ లో ఉత్తీర్ణత సాధిస్తే.. స్కూళ్లు వారికి ధ్రువపత్రం అందజేస్తాయి. అయితే వాటితో పాటు ఆర్టీవో కార్యాలయంలో కూడా దరఖాస్తు చేసుకోవాలి. ఇటీవలే కేంద్రం విడుదల చేసిన ఈ మార్గదర్శకాలు జూన్ 01 నుంచి అమలులోకి రానున్నాయి.

## దిగ్గజ బ్యాంక్ బంపరాఫర్.. సేవింగ్స్ అకౌంట్, పై అత్యధిక వడ్డీ.. రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసా?




దాదాపు అన్ని బ్యాంకులు ప్రతి నెలా సేవింగ్స్ అకౌంట్ ఇంకా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరిస్తుంటాయి. వడ్డీ రేట్లు పెంచొచ్చు లేదా తగ్గించొచ్చు. లేదా స్థిరంగా కూడా ఉంచొచ్చు. రూ. 2 కోట్లకు లోబడిన లపై కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 2024, మే 22 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది. ఈ వివరాల్ని చూద్దాం.హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ ఎన్నిసార్లు గెలిచారు? ఆసక్తికర వివరాలుడీల్స్ చూడండిహైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ ఎన్నిసార్లు గెలిచారు? ఆసక్తికర వివరాలుఅమెజాన్ అప్లయన్సెస్ అప్‌గ్రేడ్ డేస్, నేడే చివరి రోజు ఎ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు వాషింగ్ మెషీన్స్‌పై 55% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్ అప్లయన్సెస్ అప్‌గ్రేడ్ డేస్, నేడే చివరి రోజు ఎ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు %ఒ% వాషింగ్ మెషీన్స్‌పై 55% వరకు తగ్గింపుప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలాడీల్స్ చూడండిప్రెగ్నెన్సీలో దంతాలు, చిగుళ్ళని కాపాడుకోండిలాప్రైవేట్ సెక్టార్‌కు చెందిన దిగ్గజ షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు సేవింగ్స్ అకౌంట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ చేసే డిపాజిట్లపై ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఈ కొత్త వడ్డీ రేట్లు మే 22నే అమల్లోకి వచ్చాయి. కొత్త వడ్డీ రేట్ల ప్రకారం.. ఇప్పుడు జనరల్ కస్టమర్లకు అత్యధికంగా డిపాజిట్లపై 8 శాతం వడ్డీ వస్తుండగా.. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్లు అదనంగా 55 బేసిస్ పాయింట్లు అంటే 8.55 శాతం వడ్డీ పొందుతున్నారు. ఇది 19 నెలల నుంచి 20 నెలల డిపాజిట్లపై వర్తిస్తుంది. ఇక సేవింగ్స్ అకౌంట్ల విషయానికి వస్తే అత్యధికంగా ఈ బ్యాంకు 8 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇలా..7-45 రోజుల ఎఫ్‌డీపై సాధారణ ప్రజలకు 3.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 4.25

# పాలస్తీనాను దేశంగా గుర్తించిన ఐర్లాండ్, నార్వే, స్పెయిన్.. ఇజ్రాయిల్ కీలక నిర్ణయం

ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా పాలస్తీనాకు మద్దతుగా పాశ్చాత్య దేశాలు కీలక ఎత్తుగడను తీసుకున్నాయి. ఇప్పటికే అమెరికా, ఇతర యూరప్ దేశాల్లో పాలస్తీనాకు మద్దతుగా విద్యార్థులు పలు యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉంటే, తాజాగా ఐర్లాండ్, నార్వే,స్పెయిన్ దేశాలు పాలస్తానాను అధికారికంగా ఒక దేశంగా గుర్తించాయి. గాజాలో ఇజ్రాయిల్-హమాస్ మిలిటెంట్లకు తీవ్రంగా యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ నిర్ణయంపై ఇజ్రాయిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఐర్లాండ్, నార్వేల్లోని తన రాయబారుల్ని వెంటనే వెనక్కి రావల్సిందిగా ఆదేశించింది.ఉమామహేశ్వర్ ఏసీబీ కేసులో కొత్త ట్విస్ట్.. పోలీసులతోనే బినామీ వ్యాపారాలుబుధవారం ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ మాట్లాడుతూ.." నేను ఐర్లాండ్, నార్వేలకు స్పష్టమైన, నిస్సందేహమైన సందేశాన్ని పంపుతున్నాను. ఇజ్రాయిల్ తన సార్వభౌమత్వాన్ని బలహీనపరిచే, దాని భద్రతకు అపాయం కలిగించే వారి పట్ల మౌనంగా ఉండదు" అని అన్నారు. పాలస్తానాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తూ ఆ దేశాలు తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ఐర్లాండ్, నార్వేలోని ఇజ్రాయిల్



రాయబారుల్ని తక్షణమే రీకాల్ చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. ఇదిలా ఉంటే స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ మాట్లాడుతూ మే 28 నుంచి తమ దేశం కూడా పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించిందన్నారు, అయితే దీనిపై స్పెయిన్‌కి ఇజ్రాయిల్ వార్నింగ్ ఇచ్చింది.''ఐరిష్- నార్వేజియన్ మూర?త్వం మమ్మల్ని నిరోధించలేదు. మా లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నాము. మా పౌరుల భద్రతను పునరుద్ధరించడం, హమాస్‌ని కూల్చివేయడం, బందీలను ఇంటికి తీసుకురావడం మా లక్ష్యం, వీటి కంటే న్యాయమైన కారణాలు లేవు" అని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి అన్నారు. అయితే, మధ్యప్రాచ్యంలో శాంతికి తమ నిర్ణయం దోహదపడుతుందని పాలస్తీనాను దేశంగా గుర్తించిన నార్వే, ఐర్లాండ్, స్పెయిన్ దేశాలు చెబుతున్నాయి. మరోవైపు యూరోపియన్ యూనియన్ దేశాలు స్లోవేకియా, మల్టాలు కూడా శాశ్వత శాంతి కోసం రెండు-దేశాల పరిష్కారం అవసమని చెప్పింది. ఐక్యరాజ్యసమితిలోని 193 సభ్యదేశాలలో మొత్తం 143 పాలస్తీనా దేశాన్ని గుర్తించాయి. పాలస్తీనా రాజ్యాన్ని అధికారికంగా గుర్తించని దేశాలలో మరియు న్నాయి.

# ఖగోళంలో ఏం జరుగుతోంది వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది

9 ఎ ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి%ొ% చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ%ొ% ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా%ొ% దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి.అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్‌షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు.సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు.వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ %శ% అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది.తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్ట్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు.ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించిందిప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి.

**1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు.**

**2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది.**

**3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో .**



4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట.వలయంలో కలవరంసౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు.ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం.ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా.భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ %ూఖ% లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800 ల దూరంలో ఉందని అంటున్నారు.భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం కప్పబడి ఉందని ఊహిస్తున్నారు.అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ%ొ% ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు.హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది.చిలీలో వేరా రూబిన్ నక్షత్రశాల భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు.ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే%ొ% వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారుతక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నదిగ్రహరాజు సూర్యుడువేద వాఙ్మయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి.ముందే కనుగొన్న భారతీయుడు?నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం.పాపం ప్లూటోనెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ%ొ% దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే%ొ% కైపర్ బెల్టులోని సెడ్నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది!రోచ్ లిమిట్‌రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దొంటే%ొ% పెద్ద వస్తువు వ్యాసార్థంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు.ఉన్నట్టా లేనట్టా!ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలకు%ొ% అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటే%ొ% కైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు.కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు.వలయాకారంలో ఎన్నో వస్తువులు ప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు.కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే అంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు.కోజాయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే%ొ% కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు.ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం!ప్లానెట్ 10 కూడా ఉంటుందా!ప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణం ఆ గ్రహమే అంటున్నారు.సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాలఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు.మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com